


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 21 | నవంబర్ | 2025 | పేజీలు: 08


## పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని 2







## రైతులకు ఇబ్బందులు

# కల్గించొద్దు

### కొనుగోళ్ళు వేగిరం చేయాలి



**కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలి**

**ప్రతి ఆడపడుచుకు చీర**

**రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఇబ్బందులు కల్పించకుండా కొనుగోలు చేసి డబ్బులు త్వరగా అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో వారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి వరి కొనుగోలు పై ఐ.కే.పి., సహకార సంఘం కొనుగోలు కేంద్రాల యజమానులు, రైస్ మిల్లర్లు, ఎపియం లతో సమీక్ష నిర్వహించారు. రైతులు వడ్లు కొనుగోలు కేంద్రానికి వడ్లు తెచ్చినప్పుడు 17 శాతం తేమ శాతం , తాలు, మట్టి లేకుండా చూసుకొని తూకం చేసి అక్కడే రైతుకు రషీదు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదని, రైతులు రైస్ మిల్లు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నుండి వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలనీ, ట్యాబ్ ఎంట్రీ చేయకుండా వడ్లు లారీ ..మిగతా 2లో

## ఆకస్మిక తనిఖి చేసిన కలెక్టర్..



నంగునూర్, అక్షిత ప్రతినిధి: నంగునూర్ మండలం లోని నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మాణం చేస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనీ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారంభానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ లోపల బీటీ రోడ్ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. రోడ్ వెంబడి చెట్ల పొదలు తొలగించాలని. పబ్లిక్ మీటింగ్ కి వివిధ జిల్లాల నుండి ప్రజల సమీకరణ కోసం వాహనాల ఏర్పాటు పార్కింగ్ కోసం పక్కన గల టిజిఐఐసి ..మిగతా 2లో

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు

## ఘన స్వాగతం



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 18వ తేదీన జరిగిన కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక “జల సంచయ్ – జన భాగీదారి” అవార్డును స్వీకరించి గురువారం కలెక్టరేట్ కు వచ్చిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు కార్యాలయం ప్రధాన గేటు వద్ద అధికారులు పూలమాలలు, బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం ..మిగతా 2లో




## బాలలు భయాలను వీడి ప్రశ్నించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

వరంగల్, అక్షిత బ్యూరో: బాలలు భయాన్ని వీడి ప్రశ్నించడం నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ యూనిట్, ఎన్.జీ.ఓ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాకథాన్ ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కాశీబుగ్గ నుండి ఓ సిటీ గ్రౌండ్స్ వరకు జరిగిన ఈ ర్యాలీలో పాఠశాలలు, బాలల సంరక్షణ సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఓ సిటీ గ్రౌండ్స్ లో జరిగిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారని, వాటి నుండి బయట పడాలంటే వారి భయాన్ని వదిలి గొంతెత్తి ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అంతేకాక ప్రతీ పిల్లవాడు ఆరోగ్య కరమైన, ఆహ్లాద కరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. బాలలు వారి హక్కుల పట్ల అవగాహన కలిగి ఉంటూనే బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పాఠశాలల్లో వారు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు అందుబాటులో ఉన్న పిర్యాదుల పెట్టెలను ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ..మిగతా 2లో

## బాలలు భయాలను వీడి ప్రశ్నించాలి



**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టర్ సంధ్యారాణి, మాట్లాడుతూ బాలలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా బాలల సంరక్షణ యూనిట్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు పనిచేస్తున్నాయని, అత్యవసర సహాయం కోసం 1098 కు ఫోన్ చేసి సంప్రదించి వారి సమస్యలకు పరిష్కారాన్ని పొందాలని కోరారు.

ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్, ఆదనపు కలెక్టర్ లు బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి సాంబశివరావు, జిల్లా యువజన, క్రీడల అధికారి అనిల్, జిల్లా బాలల సంక్షేమ అధికారి ఉమా, సి డబ్ల్యు సి, చైర్మన్ వసుధ, సభ్యులు మధు, షాహెదా, సుజాత, మండల విద్యా అధికారి వెంకటేశ్వర రావు, చైల్డ్ హెల్ప్ లైన్ కల్పన,ఎన్. జీ. ఓ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు ఘన స్వాగతం



**మొదటి పేజీ తరువాయి...**

పలికారు. పలువురు అధికారులు కలెక్టర్‌కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి జల అవార్డుల్లో భాగంగా దక్షిణాది రాష్ట్రాల విభాగంలో నిర్మల్ జిల్లా రెండవ స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. జిల్లాకు కోటి రూపాయల రివార్డు లభించడం విశేషమని తెలిపారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పని చేసి, జిల్లాకు మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లాకు ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో సర్వత్రా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో పాటు అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్‌ను కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్..

**మొదటి పేజీ తరువాయి...**

స్థలంలో చదును చెయ్యాలని, వివిపి పార్కింగ్, హెలిప్యాడ్ తయారి చేయాల్సిందిగా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలకు కావలసిన అన్ని అనుమతులు తీసుకుని ప్రారంభానికి సంబంధించిన పనులను పక్కా ప్రణాళికలతో పగడ్బందిగా సిద్ధం చెయ్యాలని ఆయిల్ ఫైడ్ అధికారులను ఆదేశించారు. అందరూ అధికారులు సమన్వయం తో పని చేసి ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని ఆదేశించారు.

ఈ కార్య క్రమంలో ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, ఆయిల్ ఫైడ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఆయిల్ ఫైడ్ ఇంజనీర్ శ్రీకాంత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

వాతావరణ శాఖ సూచనలు పాటించాలని అకాల వర్షాలు కురుస్తాయని రాత్రి సమయంలో రైతులు ధాన్యం పైన టార్పలిన్ కవర్లు కప్పుకోవాలన్నారు. తేమశాతం రాగానే వెంటనే గన్నీలలో నింపి లోడ్ అయ్యేలా పని చెయ్యాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు.

# రైతులకు ఇబ్బందులు కల్గించొద్దు



**మొదటి పేజీ తరువాయి...**

ఎక్కించవద్దని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు రానున్న దాదాపు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను తరలించడానికి 350 లారీలు అవసరం అవుతాయి, కానీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో లారీలు పెట్టకపోవడం వల్ల, రైస్ మిల్లుల్లో వడ్లు సకాలంలో దించుకోకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంచి పైన 2 శాతం, తేమ పైన మరో రెండు శాతం అదనంగా తూకం తీసుకుంటున్న మిల్లర్లు మిల్లుకు వచ్చిన ధాన్యం నుండి ఒక్క కిలో కూడా తరుగు తీయడానికి వీలు లేదని హెచ్చరించారు.

ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రభుత్వ అధికారిని నియమించాలని, అదేవిధంగా కొనుగోలు కేంద్రానికి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమస్య ఎక్కడ వచ్చిన తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.వనపర్తి జిల్లాలో 2020-21 నుండి మిల్లర్లు దాదాపు 400 కోట్ల రూపాయల ధాన్యం ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉందని, వాటిని వెంటనే అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. ధాన్యం ఇవ్వని మిల్లుల పై రెవెన్యూ రికవరి యాక్టు ప్రయోగించాలని సూచించారు. మిల్లర్లు తమ సూపర్వైజర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకే వెళ్లి తేమ శాతం చూసుకోవాలని, రైతులకు తేమ పేరుతో ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు.

వనపర్తి జిల్లాలో వానకాలం వరి ధాన్యం దాదాపు 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యిందని, అందులో నుంచి దాదాపు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలో మొత్తం 396 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేసి ఇప్పటి వరకు 330 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు



కొల్లాపూర్ ప్రాంతంలో వరి కోతలు ఆలస్యంగా ప్రారంభించినందున మిగిలిన కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.

ఇప్పటి వరకు 33 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని ఇందులో ఇప్పటివరకు 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ట్యాబ్ లో ఎంట్రీ చేసినట్లు తెలిపారు ఆయన వనపర్తి జిల్లాలో మొత్తం 173 రైస్ మిల్లులు ఉండగా ఈ సంవత్సరం 81 మిల్లులకు ధాన్యం కేటాయించేందుకు అనుమతించడం జరిగిందన్నారు. మిగిలిన మిల్లులు సకాలంలో ధాన్యం అప్పగించనందున ధాన్యం కేటాయించడంలేదని, 39 మిల్లులపై కేసులు సైతం నమోదు చేసినట్లు కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు.

మిల్లుకు ధాన్యం కేటాయించాలంటే ముందుగా కనీసం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుందని కానీ ఇప్పటివరకు కేవలం 46 మిల్లులు మాత్రమే బ్యాంకు గ్యారంటీ ఇచ్చినట్లు చెప్పారు.స్పందించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మిగతా రాష్ట్రాల్లో మిల్లర్లు వంద శాతం బ్యాంకు గ్యారంటీ ఇస్తున్నారని, ఇక్కడ కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వడానికి ఇబ్బందులు ఏమున్నాయని మిల్లర్లను ప్రశ్నించారు.వెంటనే మిల్లర్లు అందరూ బ్యాంక్ గ్యారంటీ ఇచ్చి ధాన్యం దించుకోవాలి, ఇతర జిల్లాకు ధాన్యం వెళ్లకుండా చూడాలని సూచించారు.

అదేవిధంగా జిల్లాలో కొనుగోలు చేసిన దొడ్డు వడ్లు వారం రోజుల నుంచి కొనుగోలు కేంద్రం నుండి తరలించడం లేదని రైతులు తన దృష్టికి తెచ్చారని, కొనుగోలు చేసిన దొడ్డు వడ్లు యుద్ధప్రాతిపదికన మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

తేమ కొలిచే యంత్రాలలో వ్యత్యాసాలు ఉన్నాయని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు మంత్రి దృష్టికి తీసుకురాగా అవసరమైతే ఒకే రకమైన తేమ కొలిచే యంత్రాలు కొని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, మిల్లర్లకు అందజేసి వారి నుండి డబ్బులు వసూలు చేసుకోవాలని కలెక్టర్ ను సూచించారు.

ఇందిరమ్మ చీరలను 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళకు అందించాలి..

ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రజా ప్రభుత్వం 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళకు ఒక ఇందిరమ్మ చీరను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, మండలాల వారిగా షెడ్యూలు చేసుకొని ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేస్తూ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, శంకర్ నాయక్, జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఏపీఎం లు, ఎ ఈ ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఓటర్ జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొనగా కలెక్టరేట్ నుంచి పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలను కుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాలు ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా




ప్రణాళికలు అందించాలని అన్నారు. పంచాయతీ తుది ఓటర్ జాబితాకు సంబంధించి ఫిర్యాదులు అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించి ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనపై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వార్డులకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ ఖరారు చేసి చెక్ చేసుకోవాలని ప్రతి వర్గంలో మహిళలకు రిజర్వేషన్ 50 శాతం అమలు కావాల్సి ఉంటుందని అన్నారు.

ఈ సమావేశంలో హౌజింగ్ పిఈఓ దీక్షా రైనా జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ డివిజనల్ పంచాయతీ అధికారులు విజయలక్ష్మి రాంబాబు ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

### జిల్లా కలెక్టర్




**వరంగల్,అక్షిత బ్యూరో:** 2002 సంవత్సరంలో నమోదైన ఓటర్ల జాబితాను ప్రస్తుతం ( 2025) ఉన్న ఓటర్లతో పాటు వారి సంతానంలో ఉన్న ఓటర్లను స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ )లో సరిపోల్చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీవోలు/ ఈఆర్వోలు, అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేయడం, చనిపోయిన ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడం, ఓటర్ల జాబితాలో ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సజావుగా సాగాలంటే బూత్ లెవెల్ అధికారులతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించే బూత్ లెవెల్ ఏజెంట్ల ఆవశ్యకత ఉందన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ల నిర్ణీత జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామీ రెడ్డి, డిపిఓ కల్పన, ఎలక్షన్ డిటి రంజిత్ కుమార్, వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్ తక్కల్లపల్లి రవీందర్ రావు , టిడిపి కె శ్యామ్, బిజెపి బి హరి శంకర్, వైఎస్ఆర్సిపి ఎన్ రజినీకాంత్, డీఎస్పీ జే అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలకు హాజరు కాని పదవ తరగతి విద్యార్థిని సుస్మిత ఇంటికి వెళ్లిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు





**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** గురువారం భువనగిరి మున్సిపాలిటీ లో గల సింగన్న గూడెం లోని ఇందిరమ్మ కాలనీ లో నివాసం ఉంటున్న బానోతు సుస్మిత ఇంటికి వెళ్లి ఎందుకు రోజు స్కూల్ కి వెళ్లడం లేదని సుస్మిత ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సుస్మిత ఇంట్లో పరిస్థితి పై ఆరా తీశారు. ఇంట్లో వాళ్ళ అమ్మ గారికి ఆరోగ్యం సరిగా లేదని , నాన్న మేస్త్రి పనికి వెళతారని,అమ్మ కి తోడుగా ఎవరు లేకపోవడం వలన ప్రతి రోజు బడికి వెళ్లలేక పోతున్నానని కలెక్టర్ కు వివరించిన సుస్మిత.

కలెక్టర్ సుస్మిత ఇంటికి వెళ్లిన సమయంలో వాళ్ల అన్నయ్య అమ్మ గారిని తీసుకొని ఆసుపత్రికి వెళ్లడం జరిగిందని సుస్మిత కలెక్టర్ కు తెలిపారు.మీ ఇంట్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేను చూసు కుంటానని హామీ ఇచ్చారు.నువ్వు మాత్రం రేపటి నుండి రోజు తప్పని సరిగా స్కూల్ కి వెళ్ళాలని, మంచిగా చదువుకోవాలని అన్నారు.విద్యార్థిని స్కూల్ కి రాని రోజు ఇంటి వద్ద నుండి చదువుకోవడానికి సదుపాయాలు సరిగా లేవని తెలుసుకొని సాయం త్రం లోపు స్టడీ చైర్. రైటింగ్ పాడ్ పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# 24న బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద చేపట్టే శాంతియుత ధర్నాను జయప్రదం చేయండి..

### బి.సి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు శివ ముదిరాజ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** ఈ నెల 24 తేదీన ఉద్యమ నాయకులు రాజా రామ్ యాదవ్ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే శాంతియుత ధర్నాకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. బీసీ జనసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సెంట్రల్ యూనివర్సిటీ వద్ద శాంతియుత (గాంధీగిరి) ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.సి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు శివ ముదిరాజ్, బిఆర్ ఎస్వీ అధ్యక్షుడు బోవేని యుగేం దర్, హెచ్ సీయూ జనరల్ సెక్రెటరీ పుత్తడి సందీప్, ఓయూ బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు




మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్, బిజెపిలదే అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అలా కాదని పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నిక లు నిర్వహిస్తే రాష్ట్రం అగ్నిగుండమే మార్చుతామని అన్నారు. బిసిలను వెంటేసుకుని పల్లకి మోసే బోయలుగా చూస్తున్నారు తప్పా వారికి రాజ్యాంగ బద్ధంగా వారికి దక్కే హక్కులను హరిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బిసి పెడెరేషన్ అధ్యక్షుడు ఆర్కే సాయన్న, బిసి కుల సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు, మహిళా సంఘా లు పెద్ద ఎత్తున పాల్గొని అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు తమ వంతు మద్దతు తెలిపాలని కోరారు. పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

# రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులు, కంటైనర్ల తొలగింపు..

### స్పందించిన అధికారులు, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపిన కాలని వాసులు..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ లోని మక్త మహబూబ్ పేట్ గ్రామం నుండి దీప్తి శ్రీ నగర్ కు వెళ్ళేదారిని ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి రోడ్డును కబ్జా చేసేసి దారిమూసివేశాడని, ఆ మూసి వేసిన రోడ్డును తెరవాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ లోని పలు కాలని వాసులు గత కొన్ని రోజులుగా అన్ని శాఖల అధికారులను కోరుతూ వచ్చారు. రెండు మూడు సార్లు అధికారులు వచ్చి చూసి వెళ్ళారే తప్ప చర్యలు తీసుకోలేరు. సోమవారం రోజు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పిం చారు. జోనల్ కార్యాలయం ముందు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అధికారులు సమస్యను పరిష్కరించకుంటే ఇంకా ఆందోళనలను ఉద్యృతం చేస్తామని హెచ్చరించారు. ఎంత దూరమైన వెళ్తామని పేర్కొన్నారు. అన్ని విషయాలు పరిశీలించిన సర్కిల్ అధికారులు బుధవారం రోజు టౌన్ ప్లానింగ్ అధికారీ రోహన్ జేసీబీతో రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులను తొలగించాడు.

**కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు....**

ఇన్నాళ్ళకు అధికారులు స్పందించి రోడ్డు కు అడ్డుగా పెట్టిన రేకులను, కంటైనర్ లను తొలిగించడం పట్ల పలు కాలని వాసులు జి హెచ్ ఎం సి అధికారులకు, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీకి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం లో ఎన్నెస్పీ క్యాంపు వద్ద ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం ప్రభుత్వం ఎకరం స్థలం కేటాయించింది.ఆ స్థలాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు నగర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి టీపిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు వడ్డెబోయిన నరసింహారావు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర తిలక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ఎస్ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ్డు బోందయ్య జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగారపు శ్రీనివాస్‌కి నివాళులర్పించిన కొరిపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామంలో సింగారపు శ్రీనివాస్ కూరపాటి పిల్లల వైద్యశాల లో పిఆర్వో పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా పనిచేస్తునారు వారికి గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ నారు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్నటి రోజున శ్వాస విడిచారు.వారి మృతి తెలుసుకున్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్ వారి స్వగ్రామం విశ్వనాథపల్లి వెళ్లి వారి పార్థివ దేహాని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రైవేట్ హాస్పటల్ అసోసియేషన్ పిఆర్వోల సభ్యులందరూ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కనక రత్నం సునీల్ సతీష్ మహేష్ వెంకట్ శ్రీనివాసరెడ్డి పాష సందీప్ విజయ రెడ్డి చారి మధు నవీన్ నాగేశ్వరరావు గోపి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు జ్ఞానానికి నిలయాలు,పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందిస్తాయి

**ఫోన్ వదలండి... పుస్తకం పట్టండి**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** 58వ జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు సత్తుపల్లి శాఖా గ్రంథాలయాన్ని సందర్శించారు. అక్కడ వివిధ రకాల అరుదైన పుస్తకాలను, చారిత్రక గ్రంథాలను పరిశీలించారు. వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కథలు పుస్తకాలు, ప్రముఖుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలు, చరిత్ర సంస్కృతి , ప్రముఖుల విజయ గాదులకు పుస్తకాలను పరిశీలించారు. పుస్తక ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకులు మల్లికార్జున రావు మాట్లాడుతూ... గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు... విజ్ఞాన భాండాగారాలు. బుక్ రీడింగ్ తో విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సెల్ఫోన్ వ్యసనము వదిలి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... జ్ఞానానికి నిలయమైన గ్రంథాలయం అందరికీ ఉచితంగా జ్ఞానం అందిస్తుంది అన్నారు.

# 26,956 ఎకరాల్లో పంటలు



## వానాకాలం సాగుపై నెక్కొండలో సమీక్ష

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** ప్రస్తుత వానాకాలం సీజన్‌లో నెక్కొండ మండలంలో మొత్తం 26,956 ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారని మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్‌ఓ) రాజ్ కుమార్ స్పష్టం చేశారు.

వానాకాలం (2025-26) పంటల సాగు విస్తీర్ణంపై సమగ్ర నివేదిక రూపొందించేందుకు ఎంఆర్‌ఓ కార్యాలయంలో రాజ్ కుమార్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, ఉద్యానవన శాఖతో సహా అన్ని లైన్ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు హాజరయ్యారు. అధికారుల సమన్వయంతో సాగు విస్తీర్ణ వివరాలను పారదర్శకంగా ఖరారు చేశారు.

ఈ సందర్భంగా ఎంఆర్‌ఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ సీజన్‌లో మండలంలో ప్రధానంగా పత్తి, వరి, మొక్కజొన్న పంటలను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, నీటిపారుదల సౌకర్యాలు అందించేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఎంపీఎస్‌ఓ (కన్వీనర్) హనుమంతు నాయక్, ఎంఏఓ నాగరాజు, ఇరిగేషన్ ఏఈఈ చందన, ఏఈఓలు రాజేష్, రఘు తదితర అధికారులు పాల్గొన్నారు.

# గీతంలో ఉల్లాసంగా కేక్ మిక్సింగ్ వేడుక








**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం ఉత్సాహభరితమైన, ఆనందకరమైన కేక్ మిక్సింగ్ వేడుకతో పండుగ సీజన్ ను స్వాగతించింది.క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ నేతృత్వంలో ఆతిథ్య విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమం, క్రిస్మస్ యొక్క వెచ్చదనం, స్ఫూర్తిని జరుపుకోవడానికి వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులందరినీ ఒకచోట చేర్చింది.ప్రపంచ వ్యాప్తంగా గౌరవించబడే సంప్రదాయమైన కేక్ మిక్సింగ్ వేడుక ఆశ, ఆనందం,కొత్త ప్రారంభాలను సూచిస్తుంది.గీతంలో,ఈ వేడుక ఒక పాక శాస్త్ర ఆచారానికి మించి జరిగింది.ఎండిన పండ్లు,గింజలు (నట్స్),సుగంధ ద్రవ్యాలు,వివిధ రసాల ఉల్లాసమైన మిశ్రమంలో పాల్గొనడానికి విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బంది చేతులు కలిపారు.కృతజ్ఞత, ఐక్యతను ప్రతిబింబించే గొప్ప పండుగ కేక్ లను తయారు చేయడానికి ఈ మిశ్రమాన్ని కొన్ని వారాల పాటు ఊరబెడతారు.'సమాజం, భావోద్వేగం,భాగస్వామ్యం యొక్క ఆనందాన్ని ఈ వేడుక సూచిస్తుంది'అని అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు.'కేక్ అనేది ప్రేమతో తయారు చేసిన తినదగిన పదార్థం.ఐక్యత, స్నేహం,పండుగ ఉత్సాహాన్ని ఈ వేడుక ప్రతింబిస్తుంద'ని ఆమె అన్నారు.ఈ కేక్ మిక్సింగ్ వేడుక ద్వారా ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ప్రారంభించినట్టయింది.ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి,డైరెక్టర్-స్కూల్ ఆఫ్ టెక్నాలజీ %ు% డీన్-కోర్ ఇంజనీరింగ్,వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఆతిథ్య బృందంతో పాటు ఉత్సాహంగా పాల్గొన్నారు.మొత్తంమీద ఇది వేడుకల స్ఫూర్తిని పెంచడమే గాక, ఈ సీజన్ లోనే చిరస్మణీయమైన కార్యక్రమంగా నిలిచిపోయింది.

# వెలుగు పంచిన హెచ్ఎం జాన్ నాయక్

**ఇటుక బట్టీల చీకటిలో నుంచి 10 మంది చిన్నారులను బడిబాట పట్టించిన బృందం**

**విద్యాభివృద్ధికి ఆదర్శంగా నెక్కొండ ప్రాథమిక పాఠశాల సిబ్బంది**





**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** పాఠశాల అంటే కేవలం నాలుగు గోడల మధ్య బోధనకే పరిమితం కాకుండా, సమాజంలో విద్యకు దూరమైన చిన్నారులను వెతికి బడికి చేర్చడమే లక్ష్యంగా నెక్కొండ ప్రాథమిక పాఠశాల (పీఎస్) ప్రధానోపాధ్యాయులు బి. జాన్ నాయక్ చారిత్రక అడుగు వేశారు. మండలంలోని ఒక వాగు పక్కన ఉన్న ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికుల పిల్లలు చదువుకు నోచుకోలేక అక్కడే కాలం గడుపుతున్న విషయాన్ని ఆయన గుర్తించారు. వెంటనే స్పందించిన హెచ్ఎం జాన్ నాయక్ నేతృత్వంలో ఉపాధ్యాయుల బృందం బట్టీల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు విద్య యొక్క ప్రాధాన్యతను క్షుణ్ణంగా వివరించారు. చదువు ద్వారానే పిల్లల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి విద్య తొలి మెట్టు అని తెలియజేశారు. ఈ ప్రయత్నం ఫలించి, ఇటుక బట్టీ యజమాని రణధీర్ రెడ్డి సహకారంతో, విద్యకు దూరంగా ఉన్న 10 మంది బడి ఈడు పిల్లలను నెక్కొండ ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం జరిగింది. పాఠశాలలో చేరిన చిన్నారులకు ఉచితంగా ఒక జత యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, మాలతి, కుమార్ రెడ్డి, బద్రు, రాజేందర్‌లు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

## ప్రతి విద్యార్థికి పాఠ్యాంశం అర్థమయ్యే విధంగా బోధన సాగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం కోమటిపల్లి లోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, చింతగట్టులోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ముందుగా కోమటిపల్లి లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ప్రతిరోజు ఎంతమంది చిన్నారులు కేంద్రానికి వస్తుంటారని అంగన్వాడీ టీచర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఒకటి నుండి ఐదో తరగతి వరకు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఎలా చదువుతున్నారు, ఆంగ్ల భాషలో బోధిస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టరు అడిగి. పాఠశాల విద్యార్థులతో ఆంగ్లంలోని



పాఠ్యాంశాన్ని చదివించి దాని అర్థం తెలుసా అని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. ఆంగ్ల పాఠాన్ని ఉపాధ్యాయురాలు చెబుతుండగా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా చింతగట్టులోని ప్రాథమిక పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో రోజు ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారని, ఆంగ్లంలో విద్యార్థులకు చదవడం రాయడం వచ్చా అని, అందరికీ యూనిఫామ్స్ ఇచ్చారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను గణిత టేబుల్స్ గురించి అడిగారు. ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. గదిలో పాఠ్యాంశాన్ని బోధిస్తున్న ఉపాధ్యాయుడితో విద్యార్థులకు ఏ మాధ్యమంలో పాఠ్యాంశాన్ని బోధిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల నమోదు చేస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పాఠ్యాంశం అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశం చెప్పే ముందు ఉపాధ్యాయులు ముందస్తుగా సన్నద్ధం కావాలన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో మాట్లాడాలని, పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవాలన్నారు. పాఠ్యాంశంలోని ప్రతి వాక్యం అర్థం విద్యార్థులకు తెలిసి ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సబ్జెక్టులను మెరుగైన బోధనతో పాఠ్యాంశాలను అర్థవంతంగా వివరించాలని సూచించారు.

**విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను పరిశీలించిన కలెక్టర్**

చింతగట్టులోని ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులకు భోజనాన్ని వండారని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందా అని వంట నిర్వాహకులు ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మెనూ ప్రకారం ఏం వండారు అని భోజన పదార్థాలను తనిఖీ చేశారు. డైనింగ్ హాల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా హసన్ పర్తి తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అక్షిత ఎఫెక్ట్

### అక్షిత కథనానికి స్పందన

**నాంపల్లి, అక్షిత న్యూస్:** చినుకు పడితే చిత్తడే అస్తవ్యస్తంగా దామెర రోడ్లు శిలాఫలకాళ్ళకే పరిమితమైన దామెర రోడ్లు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా అధికారుల ఆలసత్వమా అని శీర్షికతో అక్టోబర్ 26 న అక్షిత జాతీయ దినపత్రికలో ప్రచురమైన విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే స్పందించి దామెర లో అస్తవ్యస్తంగా రోడ్లను అధికారులు కాంట్రాక్టర్ వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి యుద్ధపాదికపద న సీసీ రోడ్లు వేయడం ప్రారంభించారు. గ్రామ ప్రజలు సంతోష వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఇలాంటి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంలో అక్షిత జాతీయ దినపత్రిక ప్రతి అక్షరం ఆయుధంగా మలుచుకొని ముందుంటుందని కొని ఆడారు. గ్రామప్రజలు అక్షిత యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.




## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల నుండి లంచం తీసుకున్న రేగళ్ళపాడు సెక్రటరీ సస్పెండ్



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఎలాంటి అవినీతికి తావు లేకుండా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం కొంతమంది అధికారుల వల్ల అభాసుపాలు కావడానికి ఎట్టి పరిస్థితుల్లో సహించదు అనడానికి నిదర్శనం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల నుండి లంచం తీసుకున్న రేగళ్ళపాడు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ .ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రేగళ్లపాడు గ్రామపంచాయతీ లోని లబ్ధిదారులు టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి రేగళ్లపాడు గ్రామపంచాయతీ సెక్రటరీ శివ మాధవరావు పై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ వద్ద డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై వెంటనే స్పందించిన హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ విచారణ అధికారిగా పీడీ శ్రీనివాస్ ను నియమించి పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక అందిన వెంటనే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. హౌసింగ్ ఎండి ఆదేశాలు అందిన వెంటనే ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ బుధవారం సాయంత్రం రేగళ్లపాడు గ్రామపంచాయతీ సెక్రటరీ శివ మాధవరావును సస్పెండ్ చేయడం జరిగింది.

## కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు,ఆహారం,ప్రజా పంపిణీ,పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ని గురువారం హైదరాబాద్ లోని తాజ్ కృష్ణలో ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు ఆయనకు శాలువాతో సత్కరించి,పూల బొకే అందించారు.కేంద్ర మంత్రి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి,బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్,రామారావు పటేల్ జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో సివిల్ సప్లై వ్యవస్థపై, పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను,పలు అంశాలను కేంద్రమంత్రికి వివరించారు.

## జిఎల్ఎస్ డెంటల్ క్లినిక్ డాక్టర్ శేషు కుమార్ పై కేసు నమోదు



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** హనుమకొండ పట్టణంలోని కాకాజి కాలనీలో డాక్టర్ శేషు కుమార్ జి ఎల్ ఎస్ డెంటల్, ఇంప్లాంట్ సెంటర్ ని గత కొన్ని సంవత్సరాలుగా నడుపుతున్నాడు సదర్ దంత వైద్యుడు తనకు ఎండిఎస్ డిగ్రీ లేకపోయినను పత్రికాముఖంగా ప్రచురణాలు ఇస్తూ గత కొద్ది కాలంగా నగర ప్రజలను మోసం చేస్తున్నాడని, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ అధికారులు రాష్ట్ర దంత వైద్య మండలి, హనుమకొండ కలెక్టర్, జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేయగా, రాష్ట్ర దంతమండలి, జిల్లా వైద్యాధికారి ప్రాథమిక విచారణ జరిపి సదరు డాక్టర్ శేషు కుమార్ ఎటువంటి ఎండీఎస్ డిగ్రీ పట్టా లేకుండా వైద్యం చేస్తు ప్రజలను మోసం చేస్తున్నట్టు నిర్ధారించి సదరు డాక్టర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి, హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## యోగ పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** ఈనెల 15,16,17 తేదీలలో మూడు రోజులపాటు ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి యోగా పోటీలు, కరీంనగర్ జిల్లా జెడ్పిహెచ్ఎస్ వెలిశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ ఆకునూరు బాలికలు పాల్గొని, ద్వితీయ స్థానంలో నిలిచారు. 1, ఆర్టిస్ట్ యోగ సింగిల్ అండర్ 17 గర్ల్స్ విభాగం లో ఎన్ సాత్విక, 2,ఆర్టిస్ట్ యోగా ఫేర్ అండర్ 17 గర్ల్స్ విభాగంలో ఎన్. సాత్విక మరియు పి అవంతిక,3, రిథమిక యోగ పెర్ అండర్ 17 గర్ల్స్ విభాగంలో,ఎన్.సాత్విక మరియు పి.అవంతిక స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయిలో అండర్ 17 గర్ల్స్ విభాగంలో ఛాంపియన్షిప్ ద్వితీయ స్థానంలో చేర్యాల మండలంలోని ఆకునూరు విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం గెలుపొందిన విజేతలను, పిఈటి ఎం. కవితను, మరియు హెచ్ఎం వీరస్వామి ని , ఏఎంసి చైర్మన్ సైదా బేగం, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## కిక్ బాక్సింగ్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆర్బిట్ విద్యార్థులు





**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం, ఎల్లాపూర్ శివారు కేంద్రం లో ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తేదీ 19 నవంబర్ బుధవారం రోజున జగిత్యాల జిల్లాలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొని గెలుపొంది, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో పదవ తరగతికి చెందిన బి.దీక్ష వర్ధిని, తొమ్మిదో తరగతికి చెందిన ఎస్.రితిక, ఏడో తరగతికి చెందిన ఎం.కృతిక జిల్లా ప్రథమ స్థాయి లో గెలుపొంది, బంగారు పథకాలు సాధించి, సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పదవ తరగతికి చెందిన బి.సంజన,తొమ్మిదో తరగతి చెందిన ఆర్.ప్రణతి, ఏడవ తరగతికి చెందిన ఇ.తులసి శివాని,పి.సహస్ర జిల్లా ద్వితీయ స్థాయి లో గెలుపొంది, వెండి పథకాలు సాధించి సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను , కోచ్ శివను పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి , పాఠశాల డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# చుక్కా రామయ్య ఆశయాల కనుగుణంగా ఇష్టా విద్యాసంస్థలు


**ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట**

**మానసిక ఒత్తిడి లేని విద్యను అందించడమే రామయ్య ఆశయం**

**ఇష్టా విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ఐఐటి రామయ్య జన్మదిన వేడుకలు**




**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** ఐఐటి రామయ్య ఆశయాలకను గుణంగా ఇష్టా విద్యాసంస్థలను తీర్చి దిద్దామని ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట అన్నారు. గురువారం ఇష్టా విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ఐఐటి చుక్కారామయ్య 100వ పుట్టినరోజు వేడుకలు ఇష్టా విద్యాసంస్థల ఫౌండర్,మాజీ ఎమ్మెల్సీ,అన్ని వర్గాల పేద విద్యార్థులకు ఐఐటీని పరిచయం చేసిన వ్యక్తి డాక్టర్ ఐఐటి చుక్కా రామయ్య జన్మదిన వేడుకలను ఇష్టా విద్యాసంస్థల ఆధ్వర్యంలో బీరంగూడ,పటేల్ గూడ, సంగారెడ్డి,మరియు పటాన్‌చెరు బ్రాంచ్ లలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట, ఇష్టా విద్యా సంస్థల డైరెక్టర్ వినోద్ కుమార్,ఇష్టా విద్యాసంస్థల అకాడమిక్ డీన్ ప్రేమ్ కుమార్ లు ఐఐటి చుక్కారామయ్య నివాసంలో రామయ్యను కలిసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఐటి చుక్కారామయ్య 100వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన జీవితంలో సాధించిన ఎన్నో గొప్ప విషయాలను గుర్తు చేస్తూ ఇష్టా విద్యాసంస్థలను ఆయన ఆశయాలకు తగ్గట్టుగా తీర్చి దిద్దామని తెలిపారు. ఈనాటి విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేని విద్యను అందించడమే ఆయన లక్ష్యం అని పేర్కొన్నారు. ఆయన ఆశయానికి తగ్గట్టుగా ఇష్టా విద్యా సంస్థల యాజమాన్యం ఎల్లప్పుడు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇష్టా విద్యాసంస్థల సంగారెడ్డి బ్రాంచ్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి,పటేల్ గూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ రజిత,వైస్ ప్రిన్సిపల్ విజయ్ భాస్కర్ రెడ్డి,బీరంగూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ తులసి,వైస్ ప్రిన్సిపల్ పవన్ కుమార్,విజన్ స్కూల్ ప్రిన్సిపల్ ఇబ్రహీం, మరియు ఇష్టా విద్యా సంస్థల ఫిజికల్ డైరెక్టర్ లు రమేష్ ,వెంకట్ రెడ్డి అధ్యాపక బృందం,తదితరులు పాల్గొన్నారు.




**కలెక్టరేట్‌లో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై**

# వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను పెంచాలని, సిజెరియన్లను తగ్గించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు ను డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ 12వారాలలోపు ప్రతి గర్భిణీ వివరాలను ఏఎన్ఎం లు నమోదు చేయాలన్నారు. గర్భిణీలకు తప్పనిసరిగా నాలుగుసార్లు చెకప్ కు వచ్చేలా ఏఎన్ఎంలు, ఆశా లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు ఎక్కువగా జరిగేవిధంగా వైద్యాధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెరగాలన్నారు. పరకాలలో ప్రతి నెలా కనీసం 50 ప్రసవాలు, కమలాపూర్ లో 15 ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీల నమోదు ,వారి చెకప్ లు తక్కువ నమెదు తక్కువ గా ఉన్న పీహెచ్సీ ల వైద్యాధికారులను అందుకు కారణాలు అడిగి తెలుసుకుని వాటిని అధిగమించి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు.

టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో 1,98,000 టీబీ వచ్చే అవకాశం ఉన్న ఎనిమిది రకముల ప్రజలకు గాను కు గాను 1,17,000 స్క్రీనింగ్ చేయడంతో పాటు 432 పోషణ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలుపగా వీలైనంత త్వరగా అందర్నీ స్క్రీనింగ్ చేసి ఎక్స్రే పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ప్రసూతిఆస్పత్రి, పరకాల,కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాలు , పి హెచ్ సి లు సమన్వయం తో పనిచేయాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్ లు ఎక్కువగా అవుతున్న ఆసుపత్రిల లో సీ సెక్షన్ ఆడిట్ నిర్వహించాలన్నారు. పోషణ లోపం ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించివారికి అవసరమైనచికిత్స అందించడంతోపాటు తల్లిదండ్రులకు పోషకాహారం సంబంధించిన సూచనలు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, అదనపు డీఎంహెచ్ వో డాక్టర్ మదన్ మోహన్ రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహాన్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, టీబీ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, మంజుల, డెమో అశోక్ రెడ్డి, పీహెచ్సీ ల వైద్యాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వామ్మో కోడి గుడ్డు ధర మస్తు పిరం...

**సవాల్ విసురుతున్న గుడ్లు**

**తెలంగాణలో భారీగా పెరిగిన కోడిగుడ్ల ధర**

**ప్రాంతాన్ని బట్టి ఒక్క గుడ్డు రూ.7 నుంచి 9 వరకు విక్రయం**



**వలిగొండ/అక్షిత న్యూస్:** సాధారణంగా సామాన్యులకు చౌకగా దొరికే కోడిగుడ్ల ధరలు ఇప్పుడు ఆకాశాన్ని అంటుతున్నాయి. కార్తీక మాసంలో మాంసం ధరలు తగ్గితే, గుడ్ల ధర మాత్రం భారీగా పెరిగింది. డజను గుడ్ల ధర ఏకంగా 98 రూపాయలకు చేరింది. కూరగాయ ధరలు కూడా ఇంత భారీగా పెరగడం సామాన్యుల పై తీవ్ర ప్రభావం చూపుతోంది. సాధారణంగా మన దగ్గర కూరగాయల ధరలు కొండెక్కుతుంటాయి. అలానే చికెన్, మటన్ ధరలు కూడా కొన్ని సమయాల్లో భారీగా పెరుగుతుంటాయి. అయితే ఎప్పుడు స్థిరంగా.. సామాన్యులకు అందుబాటులో ఉండేది కేవలం కోడి గుడ్డు మాత్రమే. మహా అయితే 6, 7 రూపాయలు ఉంటుంది. అందుకే వందల రూపాయలు పెట్టి మాంసాహారం కొనలేని స్థితిలో కోడి గుడ్డు కూర చేసుకుని కడుపు నింపుకుంటారు.అయితే ఇదంతా నిన్నటి మాట. ఇన్నాళ్లు సామాన్యులకు అందుబాటులో ఉన్న కోడిగుడ్డు.. ధర అమాంతం పెరిగి కొండెక్కి కూర్చుంది. డజన్ గుడ్ల ధర వంద రూపాయలకు చేరువలో ఉంది.. సామాన్యులకు భారీ షాక్ ఇచ్చింది.వాస్తవానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో శ్రావణం, కార్తీక మాసాల్లో చాలా మంది మాంసాహారం తినరు. దీంతో మాంసం, గుడ్ల ధరలు దిగి వచ్చి.. కూరగాయల ధరలు పెరుగుతుంటాయి. ప్రస్తుతం కార్తీక మాసం నడుస్తోంది. మరో రెండు రోజుల్లో అనగా గురువారం నాడు ఇది ముగుస్తుంది. అయితే కార్తీక మాసంలో కూరగాయల ధరలు భారీగా పెరగాల్సింది పోయి.. అందుకు భిన్నంగా కోడి గుడ్ల రేట్లు ఒక్కసారి పెరిగిపోయాయి. డజన్ గుడ్ల రేటు 98 రూపాయలకు చేరుకుంది. మరి కోడిగుడ్ల ధర ఎందుకు ఇంత భారీగా పెరిగింది అంటే.. తాజాగా వచ్చిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్ అంటున్నారు మార్కెట్ నిపుణులు.గతంలో కిలో చికెన్ 240-260 రూపాయలు ఉంది. అయితే కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఈ ధర దిగి వచ్చింది. కిలో మీద 20 నుంచి 40 రూపాయల వరకు తగ్గించారు. అయితే మాంసం ధరలు తగ్గితే గుడ్డు రేటు మాత్రం పెరిగింది. దీంతో, సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు మాత్రం డిమాండ్ కు తగిన సరఫరా లేకపోవడం వల్లే కోడిగుడ్ల రేట్లు పెరిగాయని చెబుతున్నారు.అంతట ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో.. జనాలు ఇబ్బంది పడుతున్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం ఏర్పాటు చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం

**అన్నదానం ప్రారంభించిన ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ దంపతులు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** చంద్రమౌళీశ్వర ప్రసన్న ఆంజనేయ దేవాలయంలో 300 మంది అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదంను బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివ రామకృష్ణ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి పాల్గొని శివరామకృష్ణతో బీసీ నాయకులతో కలిసి అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి తనికెళ్ళ శివాలయంలో ప్రతి కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు ఏర్పాటులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే వివిధ ప్రాంతంలో వివిధ సందర్భాలలో కూడా అన్నదానాలను మరో అయిదు సంవత్సరాలు మొత్తం 10 సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడంలో మాకు ఎంత సంతృప్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు. మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయటం ఎంతో మంచి శుభపరిణామం అని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వారి జీవితంలో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం పట్టణ అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి అమృతపు మల్లికార్జున్ పద్మశాలి సంఘం ఉద్యోగ విభాగం దుస్స సత్యనారాయణ కమ్మర్తపు నాగేశ్వరరావు పిల్లల మరి కొండలరావు యూత్ విభాగం పులిపాటి సంపత్ చందా వీరభద్రం డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ దంపతులను గురు స్వామి గురుస్వామి చింత నిప్పు శ్రీనివాస్ పెద్దమల్ల శ్రీనివాసు లేడ బోయిన వెంకటేశ్వర్లు లు శాలువాతో సత్కరించి అభినందించారు.





## ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు నరేష్(నాని) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** మియాపూర్ 108 డివిజన్ లో ప్రసాద్ ఫౌండేషన్ సభ్యుడు ప్రగతి ఎన్క్లేవ్ వాస్తవ్య నరేష్ (నాని) ఆధ్వర్యంలో శ్రీ హేమ దుర్గామాత ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు జరుపబడింది, ఈ కార్యక్రమానికి నరేష్ (నాని) ఆహ్వానం మేరకు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు రవి, రాంబాబు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, శేఖర్ నాయుడు, తులసి, బాలు, పవన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, మధు, చిన్న , రాము, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం..

**భయాందోళనలో విద్యార్థులు**




**వలిగొండ/అక్షిత న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు జరగడం స్థానికంగా కలకలం రేపింది. వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి భయానక వాతావరణాన్ని సృష్టించారు. పాఠశాలలోనీ మూత్రశాలలో పసుపు, కుంకుమ చల్లి, నిమ్మకాయలు, కొబ్బరికాయలతో భయపెట్టే రీతిలో క్షుద్ర పూజలు నిర్వహించారు. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు ఆ దృశ్యాలను చూసి భయాందోళనకు గురయ్యారు., మరికొందరు ఆందోళనతో ఉపాధ్యాయులను ఆశ్రయించారు. తక్షణమే ఉపాధ్యాయులు ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. ఈ ఘటనతో సంగెం గ్రామం మొత్తం చర్చగా మారింది. కొందరు నిజంగానే క్షుద్ర పూజలు జరిగాయని చెబుతుండగా, ఇంకొందరు ఇది పూర్తిగా ఆకతాయిల పని అని అంటున్నారు. పాఠశాల వాతావరణం చెడగొట్టడానికి కొంతమంది ఇలా చేసి ఉండవచ్చు అనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పాఠశాల వద్ద భయానక వాతావరణం నెలకొనడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన పిల్లలు భయపడిపోతున్నారు, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు పాఠశాల వద్ద రాత్రి పూట గస్తీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

